విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదం

### 11 తాటాకు పూరిళ్లు దగ్ధం

**అంబేడ్కర్ కోనసీమ,ఫిబ్రవరి12 (చట్టం)న్యూస్:**మామిడికుదురు మండలంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం వల్ల 13 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మరికొన్ని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా త్వరితగతినే మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో 13 కుటుంబాలకు చెందిన విలువైన గృహోపకరణాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఓ వ్యక్తి గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అగ్నిమాపక శాఖ అధికారులు ప్రస్తుతం ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పరిహారం, పునరావాసం కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.


సంపుటి : 14 • సంచిక : 32 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-


## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి

మిగతా 2వ పేజీలో..

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

### తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి
### కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(చట్టం) న్యూస్ :** వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా

మిగతా 2వ పేజీలో..

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

### గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం
### రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** మూసీ పునరుద్దరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ

మిగతా 2వ పేజీలో..



## గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

### ఉభయ సభలు నేటికి వాయిదా

**అమరావతి,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దఎత్తున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై

మిగతా 2వ పేజీలో..

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

- పెట్టుబడుల రాకుండా వైకాపా కుట్రలు
- రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు అబద్దం
- క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున కేటాయింపు
- విపక్ష సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో భారీగా పెట్టుబడులు



వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు బదులిచ్చారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళుతున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని

మిగతా 2వ పేజీలో..

## సభా వ్యవహారాలు పిల్లలు చూస్తున్నారు

### వారికి మనం ఏం సందేశం ఇవ్వాలో చూడండి: స్పీకర్



**అమరావతి,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు కొనసాగాయి. గురువారం ఉదయం శాసనసభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలు నియోజకవర్గాల్లో సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం, నిర్ణీత గడువుకు 10 నిముషాల ముందే ప్రశ్నోత్తరాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. బుధవారం సభలో వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరును ప్రస్తావించారు. రాజకీయాలు, చట్ట సభలు, ప్రజాప్రతినిధుల గురించి తెలుసుకుంటారని విద్యార్థులను సభకు పిలిచామన్నారు. ఇలాంటి సమయంలో గవర్నర్ ప్రసంగిస్తుండగా కొందరు సభ్యులు అనుచితంగా వ్యవహరించారని.. కాపీలను చించి విసిరారని తెలిపారు. ఇలాంటివి జరగడం బాధ కలిగించిందంటూ స్పీకర్ ఆవేదన

మిగతా 2వ పేజీలో..

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

### లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన

మిగతా 2వ పేజీలో..

# తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం

- ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదన్న బొత్స
- ఫీజు రియంబర్స్‌మెంటులో ఎంత ఇచ్చారని నిలదీత
- బొత్స వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి

**అమరావతి,ఫిబ్రవరి12 (చట్టం) న్యూస్ :** తల్లికి వందనంపై శాసన మండలిలో మాటల యుద్ధం నడిచింది. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి - వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం



సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7-8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. మండలిలో గవర్నర్ ప్రసంగంపై టీడీపీ.. ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మంత్రి పార్థసారథి ఎదురుదాడికి దిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు మొత్తం ఇచ్చారా? అంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. 80 శాతం మందికి పైగా విద్యార్థులకు ఏడు నుంచి ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఇచ్చారని.. రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని తెలిపారు. 'నేను మాట్లాడిన మాటలు తప్పైతే రికార్డుల నుంచి తొలగించండి. నేను చెప్పింది వాస్తవమోకాదో మీ అధికారులతో విచారణ చేయించండి. తప్పు నాదైతే సభకు క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధం' అంటూ బొత్స సవాల్ విసిరారు. తానూ 15 ఏళ్లు మంత్రిగా పనిచేశానని.. మీరు మాకు సభా సాంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం లేదని బొత్స పేర్కొన్నారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి

మిగతా 2వ పేజీలో..

# నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

**మొదటి పేజి తరువాయి..**

స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

# మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

**మొదటి పేజి తరువాయి..**

ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.

# కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

**మొదటి పేజి తరువాయి..**

భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

**మొదటి పేజి తరువాయి..**

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించి తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలసేపు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

# సభా వ్యవహారాలు పిల్లలు చూస్తున్నారు

**మొదటి పేజి తరువాయి..**

వ్యక్తం చేశారు. 'సభా వ్యవహారాలు చూసే పిల్లలకు మనం ఎలాంటి సందేశం ఇస్తున్నాం. ఇవాళ చాలామంది పిల్లలు సభా వ్యవహారాలు చూసేందుకు వచ్చారు. చట్టసభలు, రాజకీయాలు అంటే పిల్లలకు సానుకూలత ఏర్పడాలని వారిని ఆహ్వానించాం. సభ చూసేందుకు వచ్చిన పిల్లలు ఇక్కడి వ్యవహారాలు చూస్తే ఏమనుకుంటారో ఆలోచించాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

**మొదటి పేజి తరువాయి..**

అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్స్టలెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్సార్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అ÷-దదెకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.

# తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం

**మొదటి పేజి తరువాయి..**

వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభ అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాల్లో రెండు అంశాల పై చర్చ నడిచిందన్నారు. భూములు 99 పైసలుకే ఇవ్వడం పై ప్రశ్నించామని.. కానీ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే విశాఖలో ఐటీని అభివృద్ధి చేశాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 99 పైసలుకే భూములిస్తానంటోంది.. ఎందుకు కంపెనీలతో లాలూచీ పడి భూములివ్వాలంటూ బొత్స ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే అదానీ డేటా సెంటర్ వచ్చింది. సీఎం కుటుంబ సభ్యులు 5 వేల కోట్ల భూములు కబ్జా చేశారు. 5 వేల కోట్లు కాదు వెయ్యి కోట్ల భూములే తమ వద్ద ఉన్నాయని గీతం సంస్థ చెబుతోంది. వేల కోట్ల భూములు కబ్జా చేయడమేంటి?. పెన్షన్లపై ప్రశ్నిస్తే ప్రభుత్వం వద్ద నుంచి సమాధానం లేదు. గవర్నర్ ప్రసంగంపై అధికారపార్టీ సభ్యులు డబ్బాలు కొట్టారు. ప్రతీ ఒక్కరికీ 15 వేలు తల్లికం వందనం ఇస్తామన్నారు. తల్లికి వందనం అందరికీ ఇచ్చారా అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.తల్లికివందనం డబ్బులో పూర్తిగా తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. చాలామంది ఖాతాల్లో ఏడెనిమిది వేలే జమ అయ్యాయి. మేం చెప్పిన విషయాలు అవాస్తవమని నిరూపిస్తే మా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని చెప్పా. మేం వేసిన ప్రశ్నకు అడ్డగోలుగా మంత్రి సమాధానం చెబుతున్నారు. 15 ఏళ్లు నేను కూడా మంత్రిగా చేశా. మేం బాధ్యతారాహిత్యంగా వివరాలు లేకుండా ఏ విషయాన్ని ప్రశ్నించం. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి. మీకు చేతనైతే మీ అధికారులతో ఎంక్వైరీ చేయించండి. మేం చెప్పింది అసత్యమని నిరూపించండి. ఈ సమావేశాలు ముగిసేలోపు తల్లికి వందనం బకాయిలను పూర్తిగా చెల్లించాలి. ప్రతిపక్షం చెప్పిన విషయాలను కనీసం పరిగణలోకి తీసుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చాలా బాధ కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తదా ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదు. గత వైఎస్సార్‌సీపీలో ఏడాదికి రెండు సార్లు కొత్త పెన్షన్లు ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

**మొదటి పేజి తరువాయి..**

వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిశికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబె కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబె అన్నారు. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

# ఘట్కేసర్ ఎన్.ఎఫ్.సి ఎస్ నగర్ లో యస్.టీ దంపతుల ప్లాట్‌ను అక్రమంగా కబ్జాకు పలుపడుతున్న ముఠా...

### 10 మందితో వచ్చి బెదిరింపులుక- - జేసీబీతో స్థలం ఆక్రమణకు ప్రయత్నం





**ఘట్కేసర్, ఫిబ్రవరి 12(చట్టం) :** ఘట్కేసర్ పరిధిలోని ఎన్.ఎఫ్.సి నగర్ లో ఓపెన్ ప్లాట్‌పై అక్రమంగా కబ్జాకు పాల్పడి నిన్ను చెపుతాము అని గొడ్డలితో బెదిరించి బూతులు తిడుతూ దాడికి ప్రయత్తిన దయ్యాలా మహేష్ యాదవ్, పళ్ళ మల్లికార్జున రెడ్డి, దయ్యాలా ప్రవీణ్ యాదవ్, దయ్యాలా నర్సిహా యాదవ్ మరియు కొందరు వ్యక్తులు,సుమారు 10 మంది గుంపుగా వచ్చి దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఎస్‌టీ సమాజానికి చెందిన దంపతులు ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి వారు పోలీసులకు మరియు ఎస్‌సీ, ఎస్‌టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వివరాల ప్రకారం, బాధితులు 2020,2022 సంవత్సరంలో సర్వే నం. 249/ఆ, 262/P & 264/Pలో ఉన్న ఓపెన్ ప్లాట్ నం.02, 25, 26లను డాక్యుమెంట్ నం. 699/2022 ద్వారా శ్రీ జాన్ అనే వ్యక్తి వద్ద నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. తమ వద్ద అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని, వాటిని పలుమార్లు చూపించినప్పటికీ కొంతమంది వ్యక్తులు పట్టించుకోలేదని పేర్కొన్నారు.

బాధితుల వాదన ప్రకారం, ఇటీవల కొందరు వ్యక్తులు జేసీబీ యంత్రంతో వచ్చి స్థలాన్ని సర్దివేయడానికి ప్రయత్నించారు. దీనిపై వారు ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, జనవరి 22, 2026న ఎస్‌సీ, ఎస్‌టీ కమిషన్ కార్యాలయానికీ వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే ఫిబ్రవరి 11, 2026న మళ్లీ సుమారు 10 మంది గుంపుగా వచ్చి తమ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా ప్రవర్తించారని, తాము ఎస్‌టీ కమ్యూనిటీకి చెందినవారమని తెలిసినా కావాలనే ఒత్తిడి తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ సందర్భంగా దూషణలు, బెదిరింపులు చేశారని బాధితులు తెలిపారు.

తమ ప్రాణాలకు మరియు ఆస్తికి ముప్పు ఉన్నందున తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారా లేదా అన్నది ఇంకా తెలియరాలేదు. అధికారులు స్పందించాల్సి ఉంది.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి

### కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య




**నార్పల, ఫిబ్రవరి 12 (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధాలను ఎండగడుతూ సిఐటియు, కెవిపిఎస్, అంగన్వాడి, ఆశ, చేనేత, వ్యవసాయ కార్మిక, పారిశుద్ధ్య, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మానవహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బాల రంగయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు చేతిలో కీలుబొమ్మగా మరి కార్మికులు, రైతుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ నాయకులు బాలాజీ నాయక్, శ్రీనివాసులు అధ్యక్ష కార్యదర్శులు. అంగన్వాడి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, రేణుక. ఆశ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అంబికా, రామాంజనమ్మ, లక్ష్మీనారాయణమ్మ. ఏపీ ఎన్హెచ్ఎం జేఏసీ నాయకులు రామలింగ. ఎర్రి నాగప్ప వ్యవసాయ కార్మిక సంఘం. మండల కార్యదర్శి ప్రభాకర్, రామాంజనేయులు చేనేత కార్మిక సంఘం. ఐద్వా మహిళా సంఘం దేవమ్మ, ఆశ అంగన్వాడి వర్కర్స్, పంచాయతీ వర్కర్స్ వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు



APJAC అమరావతి విశాఖపట్నం జిల్ల అనేక కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు ఈ రోజు జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు దేశ వ్యాప్తంగా సంఘీభావం తెలియజేస్తున్న సందర్భంగా AITUC మరియు బ్యాంకు ఉద్యోగుల సంఘాల అభ్యర్థన మేరకు 'ముఖ్యంగా 1) నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, PFRDA చట్టం రద్దు , పెండింగ్ బకాయిలు చెల్లింపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియమితీకరణ, పెన్షనర్లకు అదనపు క్వాంటం అమలుకు, మరియు ఇతర డిమాండ్లపై కేంద్రకార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12 తేదీ 2026 న జరగనున్న సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ ఈ రోజు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలని ాూజీూజ అమరావతి రాష్ట్ర నాయకత్వం ఆదేశం మేరకు. ఏపీ జెఎసి అమరావతి విశాఖపట్నం జిల్లా లో ఉన్న అన్ని సభ్యసంఘా లలో ఉన్న సభ్యులు (ప్రభుత్వ ఉద్యోగులందరూ) ఈ రోజు ఫిబ్రవరి 12వ తేదీ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ చిత్రం లో APJAC అమరావతి జిల్లా చైర్మన్ సత్తి నాగేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖూ రావు, సహ చైర్మన్ APRSA జిల్లా అధ్యక్షుడు ాూ త్రినాథ రావు, ఎతీఘుంబతీవతీ దీ. రవి శంకర్, APRSA జిల్లా కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సిటీ అధ్యక్షులు VVV RV సత్యనారాయణ, కలెక్టర్ ఆఫీసు పరిపాలనా అధికారి బీవీ రాణి, RDO office AO జానకి, తహశీల్దార్లు ఆనంద్,సుజాత కలెక్టర్ మరియు RDO వారి కార్యాలయపు సిబ్బంది, క్లాస్ IV ఉద్యోగులు, ప్రభుత్వ డ్రైవర్లు,VRO లు ఉన్నారు . జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగులు, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ (RTC) ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

సత్తి నాగేశ్వర రెడ్డి చైర్మన్



# తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 78 ఏళ్ల పేషేంట్కు అడ్వాన్స్డ్ టిఏవిఐ పక్రియను నిర్వహించి ప్రాణాలు నిలబెట్టిన యశోద హాస్పిటల్ బృందం

**ఖమ్మం బ్యూరో ( చట్టం న్యూస్) ఫిబ్రవరి 12 :** ఖమ్మం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్.జగదీష్ మాదిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన వాసుదేవమూర్తి వయసు 78 సంవత్సరాలు . పేషంట్ వాసుదేవమూర్తి కి గుండెవాల్వ్ కుంచించుకుని పొయ్యి అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో తీవ్రంగా ఇబ్బందిపడుతూ , అత్యవసర స్థితిలో సోమాజిగూడ యశోద హాస్పిటల్ కు తీసుకురాబడ్డారు . అతని పరిస్థితి వేగంగా విషమిస్తుండడంతో ఆయనకు వెంటనేవెంటిలేటర్ సపోర్ట్ అందించాల్సి వచ్చి ఉంది . ఎకోకార్డియోగ్రఫ మరియు సీటీ అయోర్టోగ్రఫ శ్రీపరీక్షలు నిర్వహించగా గుండెలోని అయోర్టిక్ వాల్వ్ తీవంగా ఇరుకైనట్లు నిర్ధారణ అయ్యి ఉంది . సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్న అత్యంత క్లిష్టమైన పరిస్థితి అతనిది . వెంటనే అత్యంత క్లిష్టమైన ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియను నిర్వహించి విజయవంతంగా పేషెంట్ ను ప్రాణాపాయం నుండి యశోద హాస్పిటల్స్ వైద్య బృందంతో రక్షించామని పేర్కొన్నారు . పేషేంట్ వయస్సు అప్పటికే ఉన్న తీవ్రమ వైన అనారోగ్య పరిస్థితులు మరియు ఓపెన్ - హార్ట్ సర్జరీవల్ల కలిగే అధిక ప్రమదాన్ని పరిగణనలోకి




తీసుకున్న కార్డియాలజీ బృందం కోత లేకుండా అత్యాధునిక టిఏవిఐ పక్రియి ను తక్షణమే నిర్వహించాలని నిర్ణయించింది . జనవరి 2026లో కుడిఫెమోరల్ ఆర్టరీద్వా రా 26 ఎమ్ ఎమ్ మెడ్ట్రానిక్ ఎవోలట్ పీ ఆర్ ఓం వాల్వ్ ను ఉపయోగించి ఈ పక్రియి ను విజయవంతంగా పూర్తిచేశారు . సర్జరీ తర్వాత పేషేంట్ ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది . ఆయనను వెంటిలేటర్ సపోర్ట్ నుండి తొలగించగా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు . తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ ఉన్న వృద్ధులకు మరియు ఓపెన్ - హార్ట్ సర్జరీ చేయలేని హై-రిస్క్ రోగులకు టిఏవిఐ ఒక వరం లాంటిది అని అన్నారు . ఈ పేషేంట్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి వచ్చారు. సకాలంలో స్పందించడం వల్లఆయన ప్రాణాలు కాపాడగలిగాం . టిఏవిఐ అనేది అత్యంత సంక్లిష్టమైన పక్రియి . దీనికి ఖచ్చితమైన పణాళిక మరియు నైపుణ్యం అవసరం . తెలుగు రాష్ట్రాల్లో స్వతంతంగా టిఏవిఐ నిర్వహించడానికి సర్టిఫికేషన్ పొందిన అతికొద్ది మంది కార్డియాలజిస్టులలో ఒకరిగా చికిత్సకు చాలా తక్కువ అవకాశాలు ఉన్న పేషేంట్లకు ఇటువంటి అత్యాధునిక చికిత్సను అందించడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది అన్నారు . ఖమ్మం వంటి జిల్లాల్లోని రోగులకు కూడా అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి మేము కష్టపడి ఉన్నాం అన్నారు . యశోద హాస్పిటల్స్ అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ లో అగ్రగామిగా ఉంటూ నిపుణులైన వైద్య లు మరియు అత్యా ధునిక సాంకేతికతతో పప్రంచ స్థాయి గుండె సంరక్షణను అందిస్తోంది . యశోద గ్రూప్ గురించి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలలో హార్ట్ ఇంటర్వెన్షన్స్ లో అగ్రగామిగా ఉంటూ నిపుణులైన వైద్యులు మరియు అత్యా ధునిక సాంకేతికతతో పప్రంచ స్థాయి గుండెసంరక్షణను అందిస్తోంది . యశోద గ్రూప్ గురించి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన పజ్రలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది . సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం కింద యశోద గ్రూప్ అత్యున్నత పమ్రణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎదిగింది . పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా అరుదైన మరియు క్లిష్టమైన పక్రియిల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ యశోద గ్రూప్ పతీ వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఎమర్జెన్సీ విభాగం , సత్యా రెడ్డి జనరల్ మేనేజర్ మార్కెటింగ్ తదితరులు పాల్గొన్నారు

# సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **ప్రతి గర్భిణీకి టీఫా తప్పనిసరి ;**
- **మాతా శిశు కేంద్రంలో మరిన్ని పడకలు ;**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ;**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 12ఱ చట్టం బ్యూరో) :** సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి అయితేనే సిజేరియన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య బృందానికి సూచించారు. కరీంనగర్ మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. గర్భిణీలు, పిల్లల వార్డును సందర్శించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కడి సమావేశ మందిరంలో గైనకాలజిస్టులు, అనస్తీసియా, పిల్లల వైద్యులు, రేడియాలజిస్టులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో సాధారణ ప్రసవాలు జరగడం విశేషమని అన్నారు. ఆదిలాబాద్ తర్వాత జిల్లాలోని పిహెచ్సిల్లో ప్రసవాల సంఖ్య





ఎక్కువగా ఉందని తెలిపారు. అదేవిధంగా మాత శిశు సంరక్షణ కేంద్రంలో డెలివరీల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అయితే సాధ్యమైన మేర సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణికి ముందు నుంచే సాధారణ ప్రసవం ఆవశ్యకతను ఏఎన్ఎం, ఆశా వర్కర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. శుక్రవారం సభలకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హాజరై సాధారణ ప్రసవం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

ప్రతి గర్భిణీకి టీఫా స్కాన్ తప్పనిసరి అని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరొక టీఫా మిషన్ తెప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు కేంద్రంలో అవసరమైన వైద్య పరికరాల జాబితా సమర్పించాలని, వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరిన్ని పడకలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్ఎంవో నవీనా, ప్రోగ్రాం అధికారి సనా, వివిధ విభాగాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ శిక్ష అధిష్టాను బిల్లు 2025 రద్దు చేయాలి

- **యూజీసీ సమానత్వ నిబంధనలు అమలు చేయాలి**
- **కార్మిక సంఘాల సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు.**
- **గజ్జెల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 12 ,(చట్టం బ్యూరో) :** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తెలంగాణ చౌరస్తా నుండి కరెక్ట్ రేటు వరకు జరిగిన సమ్మె ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా కార్మిక, ప్రజా, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పరిస్థితి ఉంది. విద్యారంగంలో నూతన విద్యా విధానం 20-20 తీసుకోవచ్చి విద్యలో కులాన్ని ,మతాన్ని జోపిస్తున్న పరిస్థితి ఈ దేశంలో ఉంది. ఈ సమ్మె సందర్భంగా నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. సమానత్వపు యుజిసి మార్గదర్శకాలను తక్షణమే అన్ని విశ్వవిద్యాలయాలలో అమలు చేయాలి. అనేక యూనివర్సిటీలలో కుల వివక్షతతో చాలామంది విద్యార్థులను వేధిస్తున్న పరిస్థితి ఉంది, ఈ పదేండ్ల కాలంలో ఇంకా పెరిగిపోయిన పరిస్థితి దేశవ్యాప్తంగా ఉంది. అదేవిధంగా కేంద్రలో బీజేపీ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చినాక విద్యకు మంచి ప్రాధాన్యత ఇస్తామని చెప్పి బడ్జెట్లో పూర్తిగా విద్యారంగాన్ని విస్మరిస్తున్న పరిస్థితి ఉంది కావున తక్షణమే కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ ని సవరించి విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి, అదేవిధంగా జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ





డిమాండ్ చేస్తుంది. ఈ దేశంలో శాస్త్రీయ విద్య విధానాన్ని పెంపొందించాలని అన్నారు అదేవిధంగా విశ్వవిద్యాలయంలో పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పెండింగ్లో ఉన్న ఫెలోషిప్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, జిల్లా కమిటి సభ్యులు సందేశ్, రాకేష్ పాల్గొన్నారు.

# బహుజన సేన నాయకులు జింక శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా లైబ్రరీకి రాజ్యాంగ పుస్తకాల అందజేత

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 12,( చట్టం బ్యూరో) :** బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ లైబ్రరీకి రాజ్యాంగ పుస్తకాలను బహుజన రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి లక్కె సాగర్ మాట్లాడుతూ, దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించే మహత్తర గ్రంథమని, దాని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. జింక శ్రీధర్ పుట్టినరోజును పురస్కరించుకుని సామాజిక బాధ్యతగా లైబ్రరీకి రాజ్యాంగ పుస్తకాలను అందజేయడం సంతోషకరమని తెలిపారు. యువత రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండా శ్యామ్, నేదురి శ్రీకాంత్,లక్కె దినాకర్, గుడిసె శశి, శ్రీను ఒక తదితరులు పాల్గొన్నారు



# రెండో శనివారం నో హాలిడే


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER: JAGTIAL DIST.
Present: Sri K.Ramu., M.A., B.Ed.,

Rc.No: 214/A1/2026 Dated:10.02.2026

Sub:- School Education - 2nd Ordinary Elections to Jagtial, Dharmapuri, Raikal, Korutla and Metpally Municipalities - Declaration of working day on 14.02.2026 to all the management schools of Jagtial district who availed holiday on 11.02.2026 in lieu of Municipal Elections - 2026 - Orders - Reg

Ref:- 1.Collector & Dist. Election Authority, Jagtial Rc.No.H4/196/26 Dt: 04.02.2026
2. Note orders of the Dist.Collector, Jagtial File.No.214/A1/2026 Dt: 10.02.2026

-oo0oo-

**కొడిమ్యాల, ఫిబ్రవరి 12 (చట్టం) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నెల 11 న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము సెలవు ప్రకటించిన విషయం విదితమే. తిరిగి ఈ నెల 14న రెండో శనివారంను పనిదినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కనుక ఈ రెండో శనివారం నో హాలిడే.

# కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంను సందర్శించిన ధర్మపురి సిఐ రాంనర్సింహ రెడ్డి



**ఎండపల్లి,వెల్గటూర్ ,ఫిబ్రవరి 12 చట్టం. :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గ్రామంలోని మహాశివరాత్రి సందర్భంగా భద్రత ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజు కోటేశ్వర స్వామి ఆలయంను సందర్శించి, పలు సూచనలు చేసిన ధర్మపురి సిఐ రాంనర్సింహ రెడ్డి .మహాశివరాత్రి పర్వదినం రోజు కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర స్వామి ఆలయంనకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయంను సందర్శించి కోటేశ్వర స్వామి ని దర్శనం చేసుకుంటారు, కోటేశ్వర ఆలయంను సందర్శించి, పరిసరాలను పరిశీలించిన అనంతరం, భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించి, తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ , ధర్మపురి ఎస్సై మహేష్, గ్రామ సర్పంచ్ పర్స కోటయ్య, ఆలయ ఈవో కాంతారెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ , ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

**వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 12 ,( చట్టం బ్యూరో ) ;** తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వార్డు సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గౌరవ వేతనం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తిని అనిల్ గౌడ్, రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల13న యధావిధిగా రవాణా శాఖ సేవలు..

- **వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి.**
- **జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి/ 12 :** ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్ గురువారం స్పష్టం చేశారు. ఈ నెల13 తారీకు నుండి యధావిధిగా... ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆర్టిఏ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు కార్యాలయంలో స్లాట్ బుక్ బుక్ చేసుకోవచ్చని, వినియోగదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

# మిస్సింగ్ కేసును ఛేదించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

## కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధునిక సాంకేతికతతో మిస్సింగ్ వ్యక్తి గుర్తింపు ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 12,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విజయవంతంగా గుర్తించినట్లు తెలియజేయడమైనది. కుటుంబ కలహాలతో మనస్థాపానికి లోనై , మిస్సింగ్ వ్యక్తి వేల్పుల తిరుపతి, తండ్రి: మల్లయ్యా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: యాదవ, నివాసం: దుర్శేడ్ గ్రామం స్వచ్ఛందంగా వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిరంతరంగా సి సి కెమెరాల ఫుటెజ్ మరియు ఆధునిక సాంకేతికతతో మిస్సింగ్ వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమలలో ఉన్నట్లు గుర్తించడమైనది. వెంటనే బంధువులకు సమాచారం ఇవ్వగా వారు తిరుమల కి వెళ్లి మిస్సింగ్ వ్యక్తి నీ తీసుకొని రావడం అయినది, అని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి, తెలిపారు.

## దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురింగి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్లీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిం దని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకా నొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మీమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయాను కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

## కాన్పూర్‌లో పాదచారులపై లంబోర్గి కారు

### ఘటనలో వ్యాపారవేత్త కుమారుడి అరెస్ట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పాదచారుల పైకి లంబోర్గిని కారు దూసుకెళ్లిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన ప్రముఖ పొగాకు వ్యాపారి కేకే మిశ్రా కుమారుడు శివంను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ అరెస్టు చోటుచేసుకుంది. కాన్పూర్‌లోని వీఐపీ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లంబోర్గిని కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న పాదచారులు, వాహనాల పైకి అది దూసుకెళ్లింది. దీనికి ముందు ఈ లగ్జరీ కారు ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అతడిని అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. బుధవారం ఈ కేసులో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన లంబోర్గిని కారును నడిపింది శివం కాదు.. తానే అంటూ మోహన్ అనే వ్యక్తి కాన్పూర్ కోర్టులో లొంగిపోవడానికి వచ్చాడు. ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు శివం మూర్ఛపోయాడని.. అతడిని ఒక చేత్తో పట్టుకొని కారు నడిపానని వెల్లడించారు. ఈ క్రమంలో కారు ఓ ఆటోని ఢీకొట్టిందని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి ఆగిపోయిందని వెల్లడించాడు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో లాకింగ్ సిస్టమ్ వల్ల తాను బయటకు రాలేకపోయానని, శివంను డ్రైవర్ సీటులోకి మార్చి.. తాను మరో సీటులోకి వెళ్లినట్లు వివరించాడు. అయితే, ప్రమాద సమయంలో కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసులు నిర్ధరించారు. ఘటన అనంతరం అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు తీసిన వీడియోలు కూడా వెలువడ్డాయి. పోలీసుల వాదనలను గమనించిన న్యాయస్థానం మోహన్ లొంగిపోవడాన్ని నిరాకరించింది. దీనిపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని పోలీసులను కోరింది. ఘటనా సమయంలో కారు నడుపుతున్నది తానేనని, మిశ్రా కాదని ఒక వ్యక్తి స్థానిక కోర్టుకు వెళ్లి బుధవారం లొంగిపోయారు. అయితే మిశ్రా వాహనం నడిపాడని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. కోర్టు ఎదుట లొంగిపోయేందుకు ఆయన పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. గురువారం ఉదయం పోలీసులు అతనిని అరెస్ట్ చేశారని, కోర్టు ఎదుట హాజరుపరుస్తారని పోలీస్ కమిషనర్ రఘుబీర్‌లాల్ తెలిపారు. మిశ్రాను ఢిల్లీలోని ఒక ఆస్పత్రి నుండి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18ఏళ్ల ఈ రిక్షా డ్రైవర్ మహ్మద్ తాఫీక్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## రైతుల ప్రయోజనాలపై మోడీ అబద్దాలు

### వాణిజ్య ఒప్పందంపై పెద్ద ఎత్తున నిరసనలు

### భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : భారత్‌-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణ గురించి మోడీ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్‌-అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. అమెరికా మన దేశంలోకి సబ్సిడీతో కూడిన వస్తువులను కుమ్మరిస్తుందని, ఫలితంగా మన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించలేరని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడతామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని విలేకరులు ప్రస్తావించగా 'అది అబద్ధం చెబుతోంది. వారు ఏమైనా చెప్పుకోనివ్వండి. నిరసనలు తప్పవు' అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను గ్రామాలలో రైతులు దగ్ధం చేస్తారని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతారని అన్నారు. 'మా ట్రాక్టర్లకు ఢిల్లీ ఎంతో దూరంలో లేదు. అవి సిద్ధంగానే ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు.

# ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

### శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి12 : హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో




పార్టీలో చేరుతున్నారు.

శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.

నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# రాంపల్లి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రోడ్డు సమస్య తీవ్రం

**- 6,240 కుటుంబాల ఆవేదన...**








**మెడ్చల్ మల్కాజిగిరి,ఫిబ్రవరి 12 (చట్టం) :** రాంపల్లి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న 6,240 కుటుంబాలు రోడ్డు కనెక్టివిటీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్‌ఆర్‌ఆర్టీఆర్‌వీ సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ స్థాపించిన నాటి నుండి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో దాదాపు 24,000 మంది ప్రజలు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని వారు తెలిపారు.

గత రెండు సంవత్సరాలుగా మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు కమిషనర్ కార్యాలయాలకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా హెచ్‌పీ కంపెనీ నుండి గోయిల్ కంపెనీ వరకు ఉన్న సుమారు 800 మీటర్ల రోడ్డు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇటీవల ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్‌ఐఐసీ) కార్యాలయం రూ.70 లక్షల టెండర్ ప్రకటనను పత్రికల్లో విడుదల చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై కాలనీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు లేకపోవడం వల్ల వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, ఆటో డ్రైవర్లు, బైక్ మరియు బస్సు ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ ప్రమాదాలకు గురవుతున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అత్యవసర సేవలు అందుకోవడంలో కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వారు అన్నారు.

కాబట్టి రాంపల్లి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ ప్రజల ప్రాణాలు మరియు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆర్‌ఆర్‌ఆర్టీఆర్‌వీ సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరింది. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు సంకేతాలు ఇచ్చింది.


## టిడిపి పార్టీ స్థలం ఆక్రమణకు పెద్ద ఎత్తున గుమ్మిగూడిన టిడిపి శ్రేణులు



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 12 :** ఖమ్మం నగరం లోని 2వ డివిజన్ (పాండురంగ పురం) వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999 సంవత్సరంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం హయాంలో 150 ఎకరాలకు ఇండ్లు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది, అదే క్రమం లో పార్టీ కార్యాలయానికి 85 గజాల స్థలం అప్పటి ఖమ్మం ఎమ్ ఆర్ ఓ కేటాయించారు, జిల్లా నాయకులు స్థానిక నాయకులు ఆ స్థలం లో టీడీపీ దిమ్మె కట్టించి జెండా ఎగరవేశారు, అప్పటి నుంచి పార్టీ అధీనంలో ఉన్న స్థలం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొంగ పట్టా సృష్టించి పార్టీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేయాలని ప్రయత్నించగా స్థానికులు వారితో వాగ్వాదానికి దిగి టిడిపి పార్టీ కార్యాలయానికి తెలియజేశారు, విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర, గుత్తా సీతయ్య, వాసిరెడ్డి భాస్కరరావు, వనమా వాసు, వడ్డేం విజయ్, హుటా హుటిన కబ్జా కాబడిన స్థలం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసి జెసిబి ద్వారా స్థలాన్ని శుభ్రపరిచి పార్టీ జెండా పాతి స్థలం స్వాధీనపరచుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, పోట్ల నాగేశ్వరావు, మందడపు సుధాకర్, మహిళ నాయకురాలు వేగినాటి ఉమ, తాడిశెట్టి స్వాతి, అనితా,మంగమ్మ, పావని,లావణ్య, ఝాన్సీ, నాయకులు చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గుండెపిన్నీ నాగేశ్వరరావు, కన్నెటి పృథ్వీ, నాగండ్ల లక్ష్మణ్, కొలికొండ మురళి, చింతనిప్పు నాగేశ్వరరావు, గుడిపూడి నాగేశ్వరరావు, ఎర్నం జేమ్స్, చావా నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పరికపల్లి

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 12 :** పెద్ద మునగాల బైరమ్ జయరాజు శ్రీలక్ష్మి ల కూతురు భావన ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను. దేగల వెంకటేశ్వర్లు మరికంటి ఎల్లయ్య తలారి ప్రేమ్ చందు ఉప్పతల ఎల్లయ్య పిట్టల వెంకటేష్ రాజశేఖర్ పరికపల్లి వెంకన్న సీతారాములు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గురువారెడ్డి జన్మదిన వేడుకలు



**ఎండపల్లి, ఫిబ్రవరి 12 చట్టం :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్, డా.గురువారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. గురువారెడ్డి వీర అభిమాని అయిన తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్త డా.గురువారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ బీదలకు అండగా ఉండాలంటూ వీరాభిమానైనా సముద్రాల రమేష్ గుప్త డా .గురువారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా పేదలకు పండ్లు ,పెరుగు పంపిణీ చేసి వీరాభిమానిగా నిలిచారు.

## రంగ రంగ వైభవంగా అంబటి మల్లికార్జున స్వామి పట్నాలు, జాతర మహోత్సవం

### జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా తాటిపర్తి శైలేందర్ రెడ్డి



**ఎండపల్లి,ఫిబ్రవరి12 చట్టం. :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో గురువారం రోజున జరిగినటువంటి శ్రీ అంబటి మల్లికార్జున స్వామి పట్నాలు, ఘనంగా నిర్వహించారు. పట్నాలు,జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఎండపల్లి మండలాల గ్రామాల సర్పంచులు కొంగల జగదీశ్వర్ రెడ్డి, సింగిరెడ్డి లింగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, సోమిశెట్టి రమేష్, గుర్రాల శ్రావణ్ రెడ్డి, ఏం సి డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, ఆలయ కమిటీ డైరెక్టర్ రాయకోటి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే జితేందర్, గెల్లు శ్రీనివాస్, గుమ్మడి లక్ష్మీనారాయణ ,నేరెళ్ల బుచ్చయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "బంగారు పళ్ళెంలో గెలుపునిస్తాం..

- పోలింగ్ మేనేజ్మెంట్ మాదే!".
- లీకైన ఆడియోలో ఉద్యోగ సంఘాల నేతల బేరసారాలు!
- రాజ్యాంగం సాక్షిగా.. రహస్య మంతనాలు!
- మంత్రి పొంగులేటితో ఉద్యోగుల 'పొలిటికల్' కాన్ఫరెన్స్ పై కలెక్టర్ కు ఫిర్యాదు.
- వార్డుల వారీగా ఉద్యోగుల చిట్టా విప్పిన నేతలు.
- ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్న వైనంపై భగ్గుమన్న బీజేపీ.
- "మీరు మా వెనుక ఉంటే చాలు.. 100% పోలింగ్ వేయిస్తాం" - ఎన్నికల కోడ్ కు తూట్లు పొడిచిన ఉద్యోగులు.
- ప్రభుత్వ ఉద్యోగులా? పార్టీ ఏజెంట్లా? ఆడియో సాక్ష్యంతో కలెక్టరేట్ మెట్లెక్కిన బీజేపీ నేతలు.





**ఖమ్మం, బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 12. :** అధికార కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఏకంగా ఎన్నికల క్షేత్రంలోకి దిగి పావులు కదుపుతున్నారన్న ఆరోపణలకు బలం చేకూర్చేలా బయటకు వచ్చిన ఆడియో సంభాషణ జిల్లాలో పెను దుమారం రేపుతోంది. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, టీఎన్జీవో , టీజీవోస్ ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులతో జరిపిన రహస్య టెలికాన్ఫరెన్స్ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం నాడు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు నేతృత్వంలో పార్టీ బృందం జిల్లా కలెక్టర్ ను కలిసి, ఆడియో సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసింది.

లీకైన ఈ ఆడియో క్లిప్ లలో ఉద్యోగ సంఘాల నేతల గొంతులో ప్రభుత్వ ఉద్యోగికి ఉండాల్సిన తటస్థ వైఖరి కన్నా, ఒక రాజకీయ కార్యకర్తకు ఉండే ఆవేశం స్పష్టంగా వినిపిస్తోందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఒక ఉద్యోగ సంఘ నేత మంత్రిగారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బంగారు పళ్ళెంలో పెట్టి గెలిపిస్తామని, మంత్రిగారు ఇచ్చిన హామీని తాము మర్చిపోలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది కేవలం మద్దతు తెలపడం మాత్రమే కాదని, స్పష్టమైన రాజకీయ ఒప్పందం లాగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా మరొక నేత ఏకంగా వార్డుల వారీగా ఉద్యోగుల గణాంకాలను చదివి వినిపించడం విస్మయానికి గురిచేస్తోంది. రెండవ వార్డులో 252 మంది, ఆరవ వార్డులో 402 మంది అంటూ క్షుణ్ణంగా లెక్కలు చెబుతూ, ప్రభుత్వ రికార్డుల్లో ఉండాల్సిన ఉద్యోగుల వ్యక్తిగత డేటాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు కూడా పోలింగ్ బూత్ లకు అందరినీ తరలించి పోలింగ్ మేనేజ్మెంట్ బాధ్యతను తామే భుజాన వేసుకుంటామని ఉద్యోగ సంఘాల నేతలు మంత్రికి హామీ ఇవ్వడం ఆడియోలో స్పష్టంగా రికార్డ్ అయ్యింది. ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఉద్యోగులే ఇలా మాట్లాడటం ఎన్నికల కమిషన్ నిబంధనలను నేరుగా ఉల్లంఘించడమేనని బీజేపీ నేతలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ప్రతిస్పందనగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులను వారించకపోగా, బాధ్యత తీసుకుని గెలిపించుకురండని, రేపు పొద్దున ఏ అవసరం వచ్చినా అన్నగా తానుంటానని వారికి అభయహస్తం ఇవ్వడం ప్రలోభపెట్టే చర్య కిందకే వస్తుందని బీజేపీ మండిపడింది.

కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడిన రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు , రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు ఇలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఆడియోలో మాట్లాడిన జయపాల్, వేలాద్రి, శోభన్ బాబు తదితర ఉద్యోగ సంఘ నేతలను తక్షణమే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని, మంత్రి పొంగులేటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్ముకోవడం మానేసి ఉద్యోగుల ఓట్లను దొంగిలించి గెలవాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. ఒకపక్క ఫోన్ ట్యాపింగ్ లపై గగ్గోలు పెట్టే మంత్రులే ఇప్పుడు ఇలాంటి రహస్య మంతనాలు జరపడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని, జిల్లా యంత్రాంగం స్పందించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల సత్యనారాయణ, నున్నా రవి, గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, అల్లిక అంజయ్య, దొడ్డ అరుణ, రవి గౌడ్, కొణతం లక్ష్మీనారాయణ, బోయినపల్లి సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయిస్తున్నట్లు జి వో జారీ





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 12 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు జీవో జారీ చేసిన సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం మరియు గోపా సంఘాల ఆధ్వర్యంలో మంత్రివర్యులు తుమ్మల క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం వద్ద తెలంగాణ ప్రభుత్వం గతంలో 29 గుంటల భూమిని గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది. గతంలో కేటాయించిన 29 కుంటల భూమిలో గౌడ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు జీవో జారీ చేశారు.

గో నెంబర్ : ఆర్టి. నెంబర్. 14గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి నిధుల కోసం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, రాష్ట్ర రవాణా మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, రెవిన్యూ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం సంబంధించిన నిధుల విడుదలజీ ఓ జారీ కోసం గౌడ సంఘానికి మరియు గోపా సంఘాలకు సహకరించిన మంత్రులకు, రాష్ట్ర నాయకులకు పాలాభిషేకం చేశారు.

ఈ సమావేశంలో ఎక్స్ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, గోప ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లకొండ శ్రీనివాస రావు గౌడ్, కార్పొరేటర్ వడ్డె బోయిన నర్సింహా రావు గౌడ్, గూడిద శ్రీనివాస గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కార్పొరేటర్ రుద్గాని ఉపేందర్ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, డాక్టర్ నారగాని రామ్ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, గోపా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శోభనగిరిపై శివపార్వతుల తొలి కళ్యాణం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 12 చట్టం ప్రతినిధి :**

లోక కళ్యాణ అర్థం ఆగిరిపల్లి శోభనగిరిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గారి చొరవతో ఏర్పడిన ఘాట్ రోడ్డు చివర ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం లో ఆగిరిపల్లి కొండపై వెలసివున్న కనకదుర్గమ్మ ఉపాసకులు దేవా గణేష్ దంపతులు కైంకర్య పరులుగా వ్యవహరించి బ్రహ్మసూత్ర సహిత స్వయంభు శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారి కళ్యాణం తొలిసారిగా జరిపించారు. సుమారు 2 లక్షల రూపాయల విలువైన శివపార్వతుల విగ్రహాలు మరియు లక్షన్నర రూపాయల విలువ గల ఆలయ సామాగ్రి దేవా గణేష్ దంపతులు వితరణ ఇవ్వగా తొలిసారి మాఘమాస కృష్ణపక్ష బహుళ ఏకాదశిలో శివ కళ్యాణమును ఆలయ ప్రధాన అర్చకులు దేవునిపల్లి శ్రీనివాస్ నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, పంచామృత ఫలాభిషేకం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట జరిగిన నుండి ఇప్పటివరకు శోభనిగిరిపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు లేనందువల్ల కళ్యాణం



జరగలేదు .గణేష్ దంపతుల వితరణతో ఆ లోటు తీరి భక్తులకు కళ్యాణం దర్శించే అదృష్టం లభించింది. కళ్యాణ అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నప్రసాద వితరణ జరిగింది. అలాగే ఉత్సవవిగ్రహాలను కొండపైనే ఉన్న ర్యాంపుపై



పల్లకి సేవ నిర్వహించే అదృష్టం తమకు కలగాలని ఆగిరిపల్లి గ్రామ భక్తులు కోరుకుంటున్నారు. ఈనెల 15వ తేదీన శివరాత్రికి అర్ధరాత్రి 12 గంటలకు జరిగే లింగోద్భవ కార్యక్రమం, మరియు తెల్లవారుజామున 3 గంటలకు జరిగే పంచామృత ఫలాభిషేక కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు అవుతారని ఆలయ ప్రధాన అర్చకులు దేవునిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యదర్శి సాయి పర్యవేక్షణలో జరిగింది.

# స్తంభంపల్లి గ్రామం లో వ్యవసాయానికి సంబంధించి సామాజిక వనరుల మ్యాప్




**బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 12 , ( చట్టం న్యూస్ ) :** బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థినిల కె. అనూషా నాయక్, తనజ్జా మహీన్, బి. సుష్మిత, జె.కావ్య ఆధ్వర్యంలో గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారం పై ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించిన సామాజిక వనరుల మ్యాప్, టైమ్ లైన్, బార్ చార్ట్, చపాతి పటం గీసి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజి ఎం .పీ టీ. సి అక్కనపల్లి ఉపేందర్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, గంద్ర నర్సింగరావు, బుర్ర రాజయెల్లయ్య ,పులి శేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూత లేని విద్యుత్ డబ్బా

## పొంచి ఉన్న ముప్పు

**కొడిమ్యాల, ఫిబ్రవరి 12 (చట్టం) :** విద్యుత్ డబ్బాకు మూత లేక ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై మసీదు ఎదురుగా గల విద్యుత్ స్థంభానికి మూత లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. సమీపంలోనే విద్యుత్ బిల్లులు వసూలు చేసే కార్యాలయం ఉన్నప్పటికీ వారు పట్టించుకుపోగా నిత్యం ఈ రోడ్డుపై బాటసారులు, వాహనదారులు, మూగజీవులు సంచరిస్తుంటాయి. పొరపాటున విద్యుత్ షాకు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు తక్షణమే ఈ విద్యుత్ డబ్బాకు మూత అమర్చాలని లేదా నూతన డబ్బా అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇస్రోలో సైంటిస్ట్ ఇంజనీర్ కొలువు

## కొడిమ్యాల యువకుడి సత్తా

**కొడిమ్యాల, ఫిబ్రవరి 12 (చట్టం) :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ ముమ్మడి రాజసింహ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)లో సైంటిస్ట్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించాడు. రాజసింహ తల్లిదండ్రులు రాజశేఖర్ మోరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఉమారాణి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాజసింహ జిల్లా కేంద్రంలోని చంద్రా డీజీ స్కూల్ లో ప్రైమరీ, శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్ లో సెకండరీ విద్యాభ్యాసం పూర్తి చేయడం జరిగింది. బాల్యం నుండి ట్యూషన్ కు వెళ్తూ చదువుల్లో ముందుంటూ పదోతరగతి పూర్తి చేశాడు. వరంగల్ బట్టుపల్లిలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేశాడు. అనంతరం జేఈఈ అడ్వాన్స్ తో కేరళలోని తిరువనంతపురం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ సీఎస్ఈ (ఏరోస్పేస్ ఇంజనీరింగ్) బ్రాంచ్ లో సీటు సాధించాడు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతుండగానే ఐఐఎస్టీ గ్రాడ్యుయేట్స్ కి ఇస్రో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్లో సైంటిస్ట్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాజసింహను ఆయా పాఠశాలలు, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 12 చట్టం ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీసవేతన అమలు చేయాలని గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలని సార్వత్రిక సమ్మెతో సత్తాచాటారు. కార్మిక హక్కులు హరించే ప్రయత్నం మానాలని, కార్మికుల జీవితాలతో ఆటలాడే ధోరణి ఆపాలని, లేదంటే సార్వత్రిక సమ్మె ఓ హెచ్చరికగా మిమ్మల్ని ముంచుతుందని తెలుసుకోవాలని ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో భారీ ర్యాలీజరిపారు. ఈ సభలో ఏలూరు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు కె వి కె ఎస్ ప్రసాద్. ఆగిరిపల్లి సిఐటియు మండల కన్వీనర్ : రాజులపాటి చంటి. ఆగిరిపల్లి సిపిఎం సీనియర్ నాయకులు సత్తు కోటేశ్వరరావు గారు మాట్లాడారు. మండల కమిటీ వారు అమృత, సునీత, విజయకుమారి, అన్నమ్మ,రాజ్యలక్ష్మి, కుశలవ సిఐటియు నాయకులు: నాగబాబు, నాగరాజు, నరేష్, అయ్యప్ప, సామియేలు, రాఘవ, శ్రీనివాస్,చంటిబాబు, రామకృష్ణ,బాబురావు,అనిల్ పోతయ్య, గంగాధర్. కుశలవా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసినారు

చట్టం సాహితీ లోకం 95814 19999

## అడుగు వేయక మరువకు



అలసిపోయిన వేళనైనా
అడుగు వెనుకకు వేయకు మిత్రమా

ఆగిపోవడం ఓటమికి ఆహ్వానం
ముందడుగే గెలుపు పథానికి ఆరంభం

నీ చిన్న అడుగే
నిన్ను శిఖర శ్రేణులపై నిలబెడుతుంది
నీ కీర్తి ప్రతిష్ఠలకు
కిరీటం కడుతుంది

ఒడిదుడుకులు మనిషికే సహజం
అవి నిన్ను గట్టి చేస్తాయి
సహనం, ఓర్పు, నేర్పు, ఆసక్తి
ఇవన్నీ నీ ఆయుధాలు.
నీడలా నీ శక్తిని
యుక్తిని వెంట తీసుకొని
ముందుకు సాగు

అదే నీకు విజయాన్ని
వరం చేకూర్చే మార్గం
అది నీ కోసం కాపు కాస్తుంది

అపజయం కూడా
నీ ధైర్యం కృషి పట్టుదలను చూసి
పారిపోతుంది
ఆ సత్యం ఎప్పటికీ మరువకు

- సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్
చురకశ్రీ,
కావలి,
నెల్లూరు జిల్లా

## క్షీరసాగర పుత్రి శ్రీ లక్ష్మిదేవి



క్షీరసాగర పుత్రి శ్రీలక్ష్మిదేవి
ఆదరించవె మమ్ము దయతో
నారాయణ సతి నాపై కృపజూపు
కరుణించి మా ఇంటికి రావమ్మా

ఓ కమల నయనీ నీకు మొక్కెదను
ఓ విమల రూపిణీ చక్కని స్వరూపిణీ
శ్రీదేవి మాకింక సిరులను ఒసంగుము
భక్తితో సేవింతు బద్రినారాయణ సతీ

శ్రీవిష్ణు ప్రియ సతివి శీఘ్రముగ దయజూడు
వైకుంఠపురము నీ నిలయమే తల్లీ
వసుధలో అంతటా నీవుందువందురే
నిత్యకళ్యాణీ అపరంజి శ్రీలక్ష్మి

కరుణారసమయి కారుణ్యగుణదాయి
దయయుంచి ఒకసారి దయచేయవే మాత
వైభవ ప్రసాదలక్ష్మి వరలక్ష్మీ రావమ్మా
అందరు నిను మదిలో వేడుచుందురు తల్లీ

మంగళకర రూపిణివి నీవమ్మా శ్రీలక్ష్మి
శ్రీవిష్ణు ఎదలోన స్థిరముగా ఉన్నావు
సకల కార్యములు నీ వలన నెరవేరు
సర్వలోక సంరక్షణి ఓ మహాలక్ష్మి

- అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్
రంగారెడ్డి జిల్లా

## అమర లోకసుందరి ఘృతాచి



పాల కడలి నందు ప్రభవించిన సుందరి ఘృతాచి,
పాలకులను ఆకర్షించెడి అందకత్తె అనుటలో లేదు పేచి!

కౌరవ,పాండవుల గురువు ద్రోణుని జన్మకు కారణము,
అరణేయుడు శుకమహర్షి జన్మకు ముఖ్య కారణము!!

వేదవ్యాస మహర్షిని ఆకర్షించిన అద్భుత సౌందర్యము,
విశ్వకర్మ కామించి ఘృతాచిచే పొందెను శాపము!

అమరేంద్రుడు అందరి పైన వాడెడి అందమైన అస్త్రము,
అమర లోక సభ నందున ఆమె చేయును అద్భుత నృత్యము!

అఖిల కళ లందున అచ్చర పొందెను ప్రావీణ్యత,
అవనీశులను ఆకర్షించు సమ్మోహనము గల్గిన సురసత!

ప్రమతిని పరిణయ మాడి పొందిన పుత్రుడు రురుని జననము,

బహుముఖ ప్రతిభను కల్గిన ఘృతాచి లావణ్యము!

రాజర్షి కుశనాభుని ప్రేమించి పరిణయ మాడెను,
రమ్యముగ నూరు పుత్రికల సంతానమును పొందెను!

ఇంద్రదేవుని సభలో ప్రధాన స్థానము పొందిన అప్సరస,
ఇనుమడించిన అందముతో అందరిని ఆకర్షించిన సురస!!


డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై

## ఊయల ఊసే లేదు



సాంకేతికత మాయలో సంస్కృతి సాంప్రదాయాలు మరుగు
ఊయల ఊసులు జోల పాటలు కనుమరుగు
నేటి ఎ ఐ ధాటికి తాళలేక జ్ఞాపకాలే మిగులు
తరతరాలుగా వారసత్వముగా వస్తున్న ఊయలకు పట్టేసాయి చెదలు
లేవు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యల జోల పాటలు
వాళ్ల ఒడిలో పడుకునే అలవాట్లు
చరవాణి ఇచ్చి ఆడిస్తున్నారు ఆటలు పాడేస్తున్నారు పాటలు
పైపై మెరుగులకే ఆకర్షణలు
ఇద్దరూ ఉద్యోగస్తులు అయితే పని వారి చేతుల్లో పిల్లలు కీలు బొమ్మలు
కలత నిద్దురేపోతున్నారు నేటి పిల్లలు
కాలంతో పాటు వాయు లీనం అయ్యాయి చెక్క ఊయల చప్పుళ్ళు
చిన్ని మెదళ్ళలో జొప్పించేవారు లేరు నీతి కథలు
ఆప్యాయతలు కరువై రోబోల సమక్షంలోనే పెరుగుతున్న చిన్నారులు
బుల్లితెరలకు బానిసలవుతూ భవిష్యత్తు అంధకార బంధురాలు
అమ్మ నాన్నల స్పర్శకు దూరమై కాలం వెళ్ళబుచ్చుతూ బాల బాలికలు
ఇలాంటివి లేక పెరిగిపోతున్నాయి మానసిక రుగ్మతలు
మళ్లీ పూర్వ వైభవం రావాలంటే
నిలబెట్టాలి ఊయల ఊసులు జోల పాటలు
మానుకోవాలి పాశ్చాత్య పోకడలు
యాంత్రిక జీవన విధానం మాని కాపాడాలి సాంప్రదాయపు విలువలు
అప్పుడే దొరుకుతాయి బాల్యానికి ఆత్మీయ అనురాగాలు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## నేదునూరి మాట

### నీ మాటే నీ సైన్యం



నీ మాటే నీ సైన్యం
నీ మాటే నీ భలం
నీ భలగం నీ ఉన్నతి

మాటతో మంచి తనం
మనిషి తనం పరిమళిస్తుంది
మాట మనిషికి దేవుడిచ్చిన
వరం మాటతో ఆర్ధత ఆత్మీయత

మాటకి లాంటిది కీతో లాక్
తీయొచ్చు మంచి మాటలతో
ఇతరుల హృదయాలను
గెలువ వచ్చు

మాటతో ఇతరుల నోరు
మూయించవచ్చు
మాటే నీ మంత్రం
మాటే నీ తంత్రం

మాటే నీసైన్యం మాటే నీధైర్యం
మాటే నీ ఆయుధంమాటే నీ వృద్ధి
అభివృద్ధి మాటే నీ ప్రగతి
పురోగతి మాటే నీ మనోదర్పణం
మాటే నీగుర్తింపు మాటే నీఉనికి

మాటే తో నీవ్యక్తిత్వ
వికాసం మాటే మార్పుకు
మార్గదర్శి మంచిమాటల
మల్లెలతో మానవీయతను
చాటుదాం

ఆత్మీయ అనుబంధాలను
అనురాగాలతో అలంకరిద్దాం
స్నేహ దీపాన్ని వెలిగిద్దాం

మాటల మమతల

పూతోటలో మరిచి పోని
మరువలేని ఆప్యాయతలను
ఆవిష్కరిద్దాం

సమత సహనం సంఘీభావం
సౌభ్రాతృత్వం సామరస్య
సమరసత పునాదుల మీద
ప్రగతి శీల దృక్పథంతో
మెరుగైన సమాజానికి
పునాది వేద్దాం

మాటే మానవ
వికాసానికి చోదక శక్తి
అని చాటుదాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
అధ్యక్షులు తెలంగాణ
ఎడ్యుకేషన్ పోరం
మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి
మాజీ కరెస్పాండెంట్
జస్టిస్ కుమారయ్య
లా కాలేజీ కరీంనగర్
కరీంనగర్ 9440245771

## కనులు రుధిర బాష్పాలు చిందిస్తున్నాయి



అందమైన పూదోట లో లేలేత గులాబీలు
మల్లె మొగ్గలు జాజి సంపెంగ పువ్వులు
సన్న జాజు మల్లెలు రంగుల పూల మొక్కలు
తీగరాగాలు తీస్తూ కూనిరాగాలు పాడసాగెను

లేలేత చక్కెర మధువు కొరకు ,
తేనేటీగలు చక్కెర్లు కొడుతూ
చక్కదనాల ముద్దుగుమ్మలు
సయ్యాట లాడసాగెను

పున్నమి వెన్నెల కిరణాల నడుమ
అందమైన సీతాకోకచిలుకలు
రెక్కల విప్పారి రివ్వున
రెపరెపలాడుతూ ఎగురుతున్నాయి

సంతోషాలు సౌభాగ్యాలు హరివిల్లుతో
ఇంద్రధనస్సుల సోయా కన్నులు
వయ్యారాల తో నయగారాలతో
వైభవపేతంగా విరాజిల్లుతోంది పూదోట..

గులాబీల అందచందాలు
మల్లె మొగ్గలు పరిమళాలు
సంపెంగ పూల సోయగాలతో
తోటమాలి ఒళ్ళంతా తుళ్ళింతలాయో...

ఏ పాపిష్టి కన్నులు మీద పడ్డాయో ,
ఏ దిష్టి తగిలిందేమో
ఏమి జరిగిందో ఏమోకాని

పచ్చని పూదోట మొగము పాలిపోతుంది

ఎటుచూసినా ఏముంది పూదోట లో
పరిమళాలు వెదజల్లే మల్లెలు
పరిచయం లేనట్టే నటిస్తున్నాయి
ప్రాణానికి ప్రాణమైన పూదోట వాడిపోతున్నది

తోటమాలి సుకుమార మనోహర రూపం
శ్మశాన వైరాగ్య నిర్వేదంతో చేష్టలుడి చూడసాగే
లేత గులాబీల రేఖలను గాంచి, తోటమాలి
కనులు రుధిర బాష్పాలు చిందిస్తున్నాయి...!

రచన:- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533

## దోమే కదా....



మురికి నీరే దాని కుటీరం
చెత్తాచెదారం లో దాని సంసారం
ఆకలి తీరాలంటే తాగాలి రక్తం
రక్తమే దాని ఆహారం
దాని కోసం పోరాటం
ఒక్క రక్తపు చుక్కే
దాని ఆకలి పరిమాణం
ఏ క్షణంలోనైనా రావచ్చు
దానికి మరణం
చంపుదామంటే దొరకడం కష్టం
దొరికితే ఒక్క క్షణం దాని మరణం
ఐనా ఆపదు ఆకలి పోరాటం
ఎంతటి మనిషినైనా
ఒక్క కాటుతో గురిచేస్తుంది అనారోగ్యం
అశ్రద్ధ చేస్తే తీస్తుంది ప్రాణం
మన రక్తంలోకి పంపిస్తుంది
దాని విషం
డెంగ్యూ మలేరియా దాని అస్త్రం
గాఢనిద్రలో ఉన్న
లేపుతుంది క్షణం
చెవుల చుట్టూ తిరుగుతూ
చేస్తుంది శబ్దం
నిద్రలేకుండా చేయడమే
దాని కర్తవ్యం
దోమే కదా అని చులకన చేస్తే
ప్రాణాలకే ప్రమాదం
మురికి గుంటలో
నీటి నిల్వలో దాగి ఉంటాయి

వాటి
వారసత్వం
వాటికి దూరంగా ఉంటేనే
మనకు ఆరోగ్యం
చుట్టుపక్కల ఉండకూడదు చెత్తాచెదారం
మన ఇంటి చుట్టు పరిసరాలు
ఉండాలి పరిశుభ్రం
నివారణ ఒక్కటే పరిష్కారం
దోమ తెరలు వాడటం శుచి శుభ్రం
మనకు ఆరోగ్యం ఆనందం

కవి రచయిత
భారత్ విభూషణ్
గుర్రం జాషువా సాహిత్య
పురస్కార గ్రహీత
నక్క కుమారస్వామి
వంగపహడ్ -హన్మకొండ

## విద్య అంటే..



అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ఆర్జించుటయే విద్య.
చీకటి నుండి వెలుగు దిశలోకి నడుచుటయే విద్య.
ఒక వ్యక్తిలో అంతర్గతంగా ఉన్న వివిధ శక్తులను వెలికి తీసి,
వాటికి సాన పెట్టటమే విద్య. సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దుట.
జ్ఞానాన్ని పెంచుకొని, ఆ అంశంపై చక్కని అవగాహన కల్పించుకొని
తనలోని నైపుణ్యాలకు అభివృద్ధి చేసుకొనుటయే విద్య పరమార్థం.
“విద్య దదాతి వినయం” విద్య ఒక వ్యక్తిలో వినయాన్ని పెంచుతుంది.
కేవలం ఒక కొలువు సంపాదించుటయే పరమార్థం కాదు విద్యకు.
విద్య ఒక సాధనంనైతిక విలువలు పెంచుటకు మరియు సామాజిక మార్పునకు.
కలవు నియత విద్య, అనియత విద్య మరియు నిరంతర సమగ్ర విద్య.
విజ్ఞాన శాస్త్ర ,సామాజిక శాస్త్ర, సాంకేతిక శాస్త్ర మానసిక శాస్త్ర తదాది
విభాగాలు ఎన్నో కలవు విద్యార్జన యందు.
దానికి తగిన అవకాశాలు కూడా.
ఉపన్యాస పద్ధతి,విద్య అభ్యసనం నందు గురువుదే ముఖ్య పాత్ర.
ఒకనాడు గురుకుల ఆశ్రమంలో జరిగేది, బోధనాభ్యసన కార్యక్రమం.
రామ లక్ష్మణులు చేసిరి, విశ్వామిత్రుని కడ అస్త్ర శస్త్ర అభ్యసనము.
బలరామ కృష్ణులు కూడా చేసిరి, గురు సాందీపని వద్ద అభ్యసనము.
ప్రాకృతిక బోదనాభ్యసన, పరిసరాలలో భాగంగా కలిసిపోయి అభ్యసనం.
రూసో మహాశయుడు ప్రవచించిన ప్రాకృతిక బోధనా పద్ధతులు.
వివిధ పరికరాల ద్వారా దృశ్య, శ్రవణ విద్యాభ్యాసం, ఆధునిక పద్ధతి.
చేతల ద్వారా అభ్యసనం, అధిక ఫలితాలను ఇచ్చే పరికల్పనా పద్ధతి.
జాన్ డ్యూయీ ప్రతిపాదించిన ఆధునిక బోధనాభ్యసన సిద్ధాంతమిది.
మట్టి బొమ్మను గురువుగా పెట్టుకొని ధనుర్విద్యను అభ్యసించిన ఏకలవ్యుడు.
గురు శుశ్రూషను చేసి, అనేక అస్త్రశాస్త్రాలు అభ్యసించిన వీర కర్ణుడు.
వీధి దీపపు వెలుగులో చదువుకొని ప్రపంచ మేధావిగా మారిన అంబేద్కరుడు.
తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన ఉపాధ్యాయిని సావిత్రిబాయి.
భారతీయ ప్రాచీన ఆధునిక విద్యా రంగాలలో కలికితురాళ్లు, విద్యా సేవకులు

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

# చట్టం సాహితీ లోకం

95814 19999

## ముందడుగు



ప్రస్తుత సమాజంలో మనిషి
ఆచి, తూచి అడుగులు వేయాలి
నువ్వు గెలవాలంటే మాత్రం
ప్రయత్నం అనేది చేస్తూ ఉండాలి
అప్పుడే నీకు విజయం లభిస్తుంది.


కష్టం కూడా ఓ మంచి గురువే
నీతో అది వచ్చిన ప్రతీసారి
ఏదో ఒక గుణపాఠం నేర్పించే వెళ్తుంది
మనిషికి మంచైనా, చెడైనా
మనచేతుల్లోనే ఉంటుంది.

మనం చేసిన పొరపాట్లు
అనుకోకుండా చేసిన తప్పులు
దాన్ని సరిదిద్దుకునే సామర్థ్యం
మన చేతిలోనే దాగివుంటుంది.

నువ్వు చేసిన తప్పును గ్రహించి
అది సరిదిద్దుకునే నిముషమే
నీ పతనానికి దూరంగా
నీ విజయానికి దగ్గరగా
అడుగులు సాగుతాయని గ్రహించు!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
సెల్ : 9866179385

# అప్పలసూరిగా జగపతిబాబు




ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# చట్టం చిత్రం

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు



టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్-అర్జున్ సంగీతాన్ని అందించారు.

-----

# విజయ్ దేవరకొండ పెళ్లి


## ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్



టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్

వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷–లక్లైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.



# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్



స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్ మార్చండి

మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఘూస్‌ఖోర్ పండత్' సినిమా టైటిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దానిని తక్షణమే మార్చాలని నిర్మాతలను ఆదేశించింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టైటిల్ ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుకాగా.. ఈ పిటిషన్‌ని విచారించిన ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ, వాక్ స్వాతంత్య్రం పేరుతో ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని, సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను ఇలాంటి టైటిళ్లతో మరింత పెంచవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. 'పండత్' అనే పదానికి 'ఘూస్‌ఖోర్' (అవినీతిపరుడు) అనే పదాన్ని చేర్చడం వల్ల బ్రాహ్మణ సామాజిక వర్గ మనోభావాలు దెబ్బతింటున్నాయని దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, కొత్త పేరును ఖరారు చేసి అఫిడవిట్ దాఖలు చేసే వరకు సినిమా విడుదలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ స్టే విధించింది. దీనిపై స్పందించిన నెట్‌ఫ్లిక్స్ మరియు దర్శకుడు నీరజ్ పాండే బృందం, కోర్టు ఆదేశాల మేరకు టైటిల్‌ను మారుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్లను తొలగించగా, తదుపరి విచారణ ఫిబ్రవరి 19న జరగనుంది.

# చట్టం స్పోర్ట్స్

# ఒమన్‌పై శ్రీలంక 105 పరుగుల తేడాతో భారీ విజయం

## టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక వరుసగా రెండో విజయం



టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక వరుసగా రెండో విజయం నమోదు చేసింది. కొలంబో వేదికగా ఒమన్?తో గురువారం జరిగిన మ్యాచ్?లో 105 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. లంక నిర్దేశించిన 226 పరుగుల ఛేదనలో ఒమన్ తేలిపోయింది. లంక బౌలర్లు విజృభించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులే చేయగలిగింది. దుష్మంత చమీర, మహీష్ తీక్షణ చెరో 2, దునిత్ వెల్లలాగే, డాసున్ హేమంత, కామిందు మెండిస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఒమన్ పవర్? ప్లే లోనే ఒమన్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆమిర్ ఖలీమ్ (6 పరుగులు), జితేందర్ సింగ్ (1 పరుగు), హమ్మద్ మీర్జా (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అప్పుడు క్రీజులోకి వచ్చిన మహ్మద్ నదీమ్, వాసిమ్?తో కలిసి వికెట్ల పతనాన్ని కాసేపు అడ్డుకున్నాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. అయితే 11.5 వద్ద వాసిమ్‌ను తీక్షణ ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో తొలి బంతికే వినాయక్ శుక్లా (1 పరుగు) ఔట్ అయ్యాడు. ఇక ఒమన్?లో నదీమ్? ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. కానీ, నదీమ్ కావాల్సినంత వేగాంగా పరుగులు చేయలేదు. అతడు ఈ ఇన్నింగ్స్‌లో 56 బంతులు ఆడినప్పటికీ చేసింది 53 పరుగులే. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్స్? ఉన్నాయి. వాసిమ్ అలీ (27 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు మినహా మిగిలిన బ్యాటర్లెవరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివర్లో వికెట్లు పడుతున్న నదీమ్ క్రీజులో నిలబడి తమ జట్టును ఆలౌట్ గండం నుంచి తప్పించాడు.కాగా, టీ20ల్లో పరుగులు పరంగా ఇది శ్రీలంకకు రెండో అతిపెద్ద విజయం. 2007 వరల్డ్?కప్?లో కెన్యాపై 172 పరుగుల భారీ తేడాతో లంక నెగ్గింది. పరుగుల పరంగా లంక జట్టుకు ఇదే భారీ విజయం. అటు ఒమన్?కు ఇదే అతి ఘోర ఓటమి. పొట్టి ఫార్మాట్?లో 100కు పైగా పరుగుల తేడాతో ఓడిపోవడం ఇదే తొలిసారి. గతంలో ఒమన్ 2025 ఆసియా కప్?లో పాక్?పై 93 రన్స్?తో ఓడింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (61 పరుగులు, 45 బంతుల్లో), పవన్ రత్నాయకే (60 పరుగులు, 28 బంతుల్లో; 8ఇ4, 1ఇ6), డాసున్ శనక (50 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. ఒమన్ బౌలర్లలో జితేన్ రామ్?నంది 2, సఫ్యాన్ మహ్మద్, జయ్ ఒడెద్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.ఈ టోర్నీలో లంకకు ఇది వరుసగా రెండో విజయం. తొలుత ఐర్లాండ్?పై గెలిచిన లంక, తాజాగా ఒమన్?పై విక్టరీ కొట్టింది. దీంతో గ్రూప్ బీలో 4 పాయింట్లతో టాప్?లో ఉంది. ఇక శ్రీలంక తదుపరి మ్యాచ్?లో ఆస్ట్రేలియా (ఫిబ్రవరి 16), జింబాబ్వే (ఫిబ్రవరి 19) ఆడాల్సి ఉంది.

# వరల్డ్‌కప్‌లో ఇటలీ తొలి విజయం

## నేపాల్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం



ప్రపంచకప్‌లో పసికూన ఇటలీ సంచలనం సృష్టించింది. టీ20 వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది. తాజాగా ముంబయి వేదికగా నేపాల్?తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. నేపాల్ నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఇటలీ 12.4 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు జస్టిన్ మోస్కా (60 పరుగులు), ఆంథని మోస్కా (62 పరుగులు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దీంతో 44 బంతులు మిగిలుండగానే ఇటలీ విజయం సాధించింది.స్వల్ప లక్ష్య ఛేదనే అయినప్పటికీ నేపాల్ ఏదైనా అద్భుతం చేస్తుందేమోనని క్రికెట్ ఫ్యాన్స్ తొలుత భావించారు. అయితే ప్రత్యర్థి నేపాల్?కు ఇటలీ ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. తొలి నుంచే ఎడాపెడా బౌండరీలు బాదేశారు. వీళ్లిద్దరి విధ్వంసంతో పవర్? ప్లేలోనే ఇటలీ వికెట్ నష్టపోకుండా 68 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన ఓపెనర్లు చెరో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే 10 ఓవర్లకు స్కోర్ 97కు చేరింది. ఇక 11, 12వ ఓవర్లో వరుసగా 14, 11 వచ్చాయి. ఆ తర్వాత 13వ ఓవర్లో రెండు సింగిల్స్ రావడంతో మ్యాచ్ ముగిసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన నేపాల్ 19.3 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆరిఫ్ షేక్ (27 పరుగులు) టాప్ స్కోరర్. రోహిత్ పౌడెల్ (23 పరుగులు), ఆసిఫ్ షేక్ (20 పరుగులు) ఫర్వాలేదనిపించారు. గతమ్యాచ్?లో మెరుపులు మెరిపించిన లోకేశ్ బమ్ (3 పరుగులు) తీవ్రంగా నిరాశపర్చాడు. చివర్లో కరణ్ కేసీ (18బి పరుగులు) బాదడంతో జట్టు స్కోర్ 120 దాటింది. ఇటలీ బౌలర్లలో క్రిషన్ 3, బెన్ 2, అలీ హసన్, జస్ప్రీత్ సింగ్, సమ్స్? తలో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఇదే టోర్నీలో రీసెంట్?గా తొలి మ్యాచ్?లో పటిష్ఠమైన ఇంగ్లాండ్?ను ఓడించినంతపని చేసిన? నేపాల్ ఈ మ్యాచ్?లో కనీసం పోటీ ఇవ్వకపోవడం గమనార్హం. ఆ మ్యాచ్?లో గెలుపు అంచులదాకా వెళ్లిన పసికూన నేపాల్, ఈసారి ఇటలీని చిత్తు చేస్తుందని మ్యాచ్?కు ముందు అంతా అనుకున్నారు. కానీ సీన్స్ రివర్స్ అయ్యింది. తొలుత బ్యాటింగ్, తర్వాత బౌలింగ్? రెండు విభాగాల్లోనూ పూర్తిగా విఫలమై వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ఇక ఆల్?రౌండ్ ప్రదర్శన చేసిన ఇటలీ రెండో మ్యాచ్?తో టోర్నీలో బోణీ కొట్టింది. అలాగే టీ20 ప్రపంచకప్?లో 100 పరుగుల భాగస్వామ్యం చేసిన మూడో అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్టు) జట్టుగా ఇటలీ అరుదైన ఘనత సాధించింది. గతంలో ఒమన్? (2021), స్కాట్లాండ్ (2026) ఈ ఘనత సాధించాయి. వరల్డ్?కప్?లో తొలి విజయం సాధించిన ఇటలీని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ అభినందించాడు. "టీ20 ప్రపంచకప్?లో తొలి విజయం అందుకున్న ఇటలీకి శుభాకాంక్షలు. ఫుట్?బాల్?లో అత్యుత్తమ జట్టైన ఇటలీ క్రికెట్‌లోనూ తనదైన ముద్ర వేయడం, గ్లోబల్ లెవెల్?కు వ్యాపిస్తుందని గుర్తుచేస్తుంది" అని సచిన్ ట్వీట్ చేశాడు.
./............

# యూటర్న్‌తో పాక్ నవ్వుల పాలైంది

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)పై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. పీసీబీ యూటర్న్ స్పెషలిస్ట్ అని, అది చేసిన పనికి ప్రపంచం ముందు పాకిస్థాన్ నవ్వుల పాలైందని మండిపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న హైఓల్టేజ్ మ్యాచ్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్.. చివరకు ఐసీసీ చర్చలతో తలొగ్గింది. ఇతర దేశాల సూచనలతో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఆదివారం( ఫిబ్రవరి 15న) ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) యూటర్న్ తీసుకోవడంపై డానిష్ కనేరియా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీరు ఇలానే ఉంటుందని, తాను ముందే చెప్పానని గుర్తు చేశాడు. పీసీబీ నిలకడలేని స్వభావాన్ని ఎండగట్టాడు.'ప్రతిదానికి ఒక హద్దుంటుంది. ఈ డ్రామా ఇక్కడితో ఆగదని, వారు ఖచ్చితంగా తమ నిర్ణయాన్ని మార్చుకుంటారని నేను ముందే చెప్పాను. ఎందుకంటే వారు మాట మార్చడంలో నిపుణులు. యూటర్న్ స్పెషలిస్ట్‌లు. నిర్ణయాలు మార్చుకునేవారిలో వీళ్లను మించి మరెవ్వరినీ చూడలేదు. ఒక సమయంలో ఒకటి చెబుతారు, మరుక్షణమే పూర్తిగా భిన్నమైనది చెబుతారు. పాకిస్థాన్ ఈ చర్యలను చూసి ప్రపంచమంతా నవ్వుతోంది.' అని కనేరియా విమర్శలు గుప్పించాడు. పీసీబీ డ్రామాతో బంగ్లాదేశ్ సమస్యను ఐసీసీ పరిష్కరించింది. కానీ పాకిస్థాన్ బోర్డుకు బంగ్లాదేశ్ ఎప్పుడు సాయం చేసిందని కనేరియా నిలదీసాడు. 'మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పెద్ద ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడేమైంది? అకస్మాత్తుగా మిమ్మల్ని ఆడేలా మార్చిందేమిటి?" అంటూ పీసీబీ వైఖరిని నిలదీశారు. పీసీబీ యూటర్న్‌కు ఐసీసీ ఒత్తిడే ప్రధాన కారణం. భారత్‌తో ఆడేందుకు నిరాకరిస్తే, ఎదురయ్యే తీవ్ర పరిణామాలపై ఐసీసీ కఠినమైన హెచ్చరికలు జారీ చేసింది. ఐసీసీ సమావేశంలో భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల కోసం పాకిస్థాన్ డిమాండ్ చేసినప్పటికీ, ఐసీసీ విధించబోయే ఆంక్షలకు భయపడి నిర్ణయాన్ని మార్చుకోక తప్పలేదు. తమ మాట వినకపోతే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా.. నిషేధం కూడి విధిస్తామని పాకిస్థాన్‌ను ఐసీసీ హెచ్చరించింది. అంతేగాకుండా.., పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్-ఎల్)లో పాల్గొనే విదేశీ ఆటగాళ్లకు నిరభ్యంతర పత్రాలు (ఎన్ఓసీలు) ఇవ్వబోమని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ తీవ్ర పరిణామాలను ఎదుర్కోనలేకనే పీసీబీ వెనక్కి తగ్గిందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ పరిణామాలను కూడా కనేరియా తన వీడియోలో ప్రస్తావించాడు. 'భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామని అకస్మాత్తుగా ప్రకటించడంలో అర్థం లేదు. ఒక నిర్ణయం తీసుకున్నాక దానికి కట్టుబడి ఉండాలి. అకస్మాత్తుగా నిర్ణయాన్ని మార్చుకుని మీడియాలో సంచలనం సృష్టించడం పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ వివాదం భవిష్యత్తులో పీసీబీకి పెద్ద తలనొప్పిగా మారుతుంది. ఇదంతా చూస్తుంటే నాకు విడ్డూరంగా ఉంది. 24 గంటలు మీడియాలో ఉండాలని ఏదో ఒకటి చేసి, ఆ తర్వాత వెనక్కి తగ్గడం అనవసరం. ఐసీసీకి వ్యతిరేకంగా మీరు ఏం చేయగలిగారు? ఏమీ చేయలేకపోయారు. ఇది భవిష్యత్తులో మీకు పెద్ద తలనొప్పిని తెచ్చిపెడుతుంది'అని కనేరియా పీసీబీని హెచ్చరించాడు. ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ మరే మ్యాచ్‌కు ఉండదంటే అతిశయోక్తి కాదు. ఈ మ్యాచ్ ద్వారానే ఐసీసీకి అత్యధిక ఆదాయం వస్తుంది. అందుకే ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్, పాక్ కనీసం ఒక్క మ్యాచ్ ఆడేలా షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. గత ఐదు సార్లు భారత్‌తో తలపడిన అన్ని మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న పాక్ జట్టు, ఈసారి భారత్‌పై తమ పేలవ రికార్డును మార్చుకోవాలని పట్టుదలగా ఉంది. మరోవైపు పాక్‌పై తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భారత్ భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.
.,

# పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు అభిషేక్ శర్మ దూరం?



టీ20 ప్రపంచ కప్ 2026 భారత్ తన రెండో మ్యాచ్ ఆడుతోంది. మొదటి మ్యాచ్‌లో అమెరికాపై విజయం సాధించింది. ఇప్పుడు రెండో మ్యాచ్ నమీబియాతో తలపడుతోంది. మొదటి మ్యాచ్‌లో తొలి బంతికే అవుట్ అయిన అభిషేక్ శర్మ ఆరోగ్యం ఇప్పుడు టీమిండియాను టెన్షన్ పెడుతోంది. అభిషేక్ కడుపు సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఇప్పుడు, నమీబియాతో జరిగే రెండో మ్యాచ్ కోసం అభిషేక్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కలేదు. మ్యాచ్‌కు ముందు టాస్ సందర్భంగా, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అభిషేక్ శర్మ ఆరోగ్యం గురించి అప్‌డేట్ ఇచ్చాడు. సూర్య అప్‌డేట్ అభిమానులకు నిజంగా షాక్‌కి గురి చేసింది. పాకిస్తాన్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు అభిషేక్ కూడా దూరంగా ఉండవచ్చని అతను చెప్పడం ఆందోళనకలిగిస్తోంది. టాస్ తర్వాత అభిషేక్ ఆరోగ్యం గురించి అడిగిన ప్రశ్నకు సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ, "అభిషేక్ ఇంకా బాగా లేదు. అతను ఒకటి లేదా రెండు మ్యాచ్‌లకు దూరమవుతాడు" అని అన్నారు. సూర్య ప్రకటన స్పష్టంగా అర్థం ఏమిటంటే, నమీబియా తర్వాత, పాకిస్తాన్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు కూడా అభిషేక్ దూరమవవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15 ఆదివారం శ్రీలంకలోని కొలంబోలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు అభిషేక్ తిరిగి వస్తాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. టోర్నమెంట్‌లో భారత్ ప్రధాన ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ. అతని స్థానంలో ఓపెనింగ్ వస్తున్న సంజూ శాంసన్ ఫామ్‌లో లేడు. ఆయన ధాటిగా ఆడటానికి పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. అయితే, అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ విఫలమయ్యాడు. ఖాతా తెరవకుండానే మొదటి బంతికే ఔటయ్యాడు. అయినప్పటికీ, పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ ఉండటం టీమ్ ఇండియాకు పెద్ద ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ సూర్య చెప్పినదే నిజమైతే కచ్చితంగా భారత్‌కు మానసికంగా దెబ్బ తగిలినట్టే. 2025 ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై అభిషేక్ విధ్వంసకరమైన బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు పాకిస్తాన్‌పైనే కాకుండా ఆ వరల్డ్‌కప్ మొత్తంలో అభిషేక్ ధాటిగా ఆడటం భారత్‌కు చాలా అవసరం.

# భారత క్రికెటర్ల వాచ్‌ల విలువ కాదు పాక్ ఆటగాళ్ల నెట్‌వర్త్..?

## షోయబ్ అక్తర్ మాట్లాడినట్లు వైరల్‌గా మారిన ట్వీట్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్-పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌పై నెలకొన్న సందిగ్ధతకు ఐసీసీ తెరదించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్.. ఐసీసీ ఆంక్షలకు తలొగ్గి తమ నిర్ణయాన్ని మార్చుకుంది. భద్రతా కారణాలతో టీ20 ప్రపంచకప్ 2026 నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోమని ఐసీసీ హామీ ఇవ్వడంతో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు పాకిస్థాన్ సిద్ధమైంది.భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా పీసీబీ డిమాండ్ చేయగా.. ఐసీసీ తిరస్కరించింది. తమ పరిధిలో లేని వ్యవహారమని, బీసీసీఐని ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడమని ఆదేశించలేమని స్పష్టం చేసింది. మిత్ర దేశాల విజ్ఞప్తుల నేపథ్యంలో బాయ్‌కట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది.దాంతో ఆదివారం(ఫిబ్రవరి 15) కొలంబో వేదికగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. పాకిస్థాన్ బాయ్‌కాట్ డ్రామా నేపథ్యంలో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొలంబో పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉండటం.. పాకిస్థాన్‌లో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం ఈ మ్యాచ్‌పై హైప్‌ను క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీక్ అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో భారత్‌కు గట్టి పోటీ ఎదురవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది.అయితే ఈ చర్చ మధ్యలో కొన్ని ఫేక్ ట్వీట్స్, కామెంట్స్ కూడా నెటిజన్లను అయోమయానికి గురి చేస్తున్నాయి. భారత్‌తో పాకిస్థాన్ జట్టును పోల్చడం సరికాదని, భారత ఆటగాళ్ల వాచీల ధర అంత కూడా పాక్ ఆటగాళ్ల సంపాదన ఉండదని షోయబ్ అక్తర్ మాట్లాడినట్లు ఓ ఫేక్ ట్వీట్ వైరల్‌గా మారింది.భారత ఆటగాళ్లతో పాకిస్థాన్ ప్లేయర్లను అస్సలు పోల్చలేరు. మా క్రికెటర్ల నెట్‌వర్త్ భారత ఆటగాళ్లు వాడే ఖరీదైన వాచులతో సమానం.'అని షోయబ్ అక్తర్.. ఓ ప్రముఖ భారత న్యూస్ ఛానెల్‌తో అన్నట్లు ఓ ఫేక్ ట్వీట్ వైరల్‌గా మారింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. ఈ కామెంట్స్‌ను అక్తర్ ఎక్కడా అనలేదు. పాకిస్థాన్‌పై ఉన్న కోపంతో ఓ భారత నెటిజన్ క్రియేట్ చేసిన పోస్ట్ అని ఈ విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఎక్స్ ఏఐ చాట్‌బాట్ గ్రోక్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఇది నకిలీ పోస్ట్ అని తేల్చింది. మెగా టోర్నీల్లో పాకిస్థాన్‌పై భారత్‌దే పైచేయిగా ఉంది. ఆసియా కప్ 2025 టోర్నీలో మూడు మ్యాచ్‌లకు మూడింటిలోనూ భారత్‌పై పాకిస్థాన్ ఓటమిపాలైంది.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999